రామగుండం నగరపాలక సంస్థ

పెద్దపల్లి జిల్లా

వార్డు కమిటీ సభ్యుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

నోటిఫికేషన్ నెం. జి1/ఎన్నికలు/225/2019-20 తేది. 15.02.2020

కొత్తగా ఆమోదించబడిన తెలంగాణ మున్సిపల్ చట్టం - 2019 లోని సెక్షన్ 17, 30, 31 ల ప్రకారం వార్డు కమిటీలు ఏర్పాటు చేయుటకు ప్రకటన జారీ చేయబడుచున్నది. ప్రతి డివిజన్ కు 4 వార్డు కమిటీలు (1) యూత్, (2) మహిళా, (3) సీనియర్ సిటిజన్ మరియు (4) ఇతర ప్రముఖులతో మరియు ఒక్కొక్క కమిటీకి (15) సభ్యుల చొప్పున నియమించబడుతారు.

అర్హతలు:

(1) సేవా కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం కలిగి ఉండాలి.

(2) 21 సంవత్సరముల పైబడిన వయస్సు కలిగి ఉండాలి.

(3) రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో సంబంధిత వార్డులో ఓటరుగా నమోదై ఉండాలి.

(4) యూత్ కమిటీలో సభ్యులుగా నియమింపబడుటకు 35 సంవత్సరాలలోపు వారై ఉండాలి.

(5) మహిళా కమిటీలో సభ్యులుగా నియమింపబడుటకు మహిళలు మాత్రమే అర్హులు.

(6) సీనియర్ సిటిజన్ కమిటీలో సభ్యులుగా నియమింపబడుటకు 60 సంవత్సరాల పైబడిన వారు అర్హులు.

(7) ప్రముఖుల కమిటీలో నియమింపబడుటకు రిటైర్డ్ ఉద్యోగులు, వీధుల యందు పేరు ప్రఖ్యాతులు గలవారు అర్హులు.

కావున ఆసక్తి కలవారు తేది. 17.02.2020 రోజున ఉదయం 11.00 గంటలకు వార్డు వారీ నిర్వహించబడు వార్డు కమిటీ సభ్యుల ఎంపిక సమావేశాలకు ఫొటో, ఆధార్ కార్డు, ఓటరు కార్డు, సేవా కార్యక్రమాలు నిర్వహించిన ధృవీకరణ పత్రాలు / ఫొటోలతో స్వయంగా హాజరు కాగలరని కోరుతున్నాము. దరఖాస్తు ఫారం మరియు ఇతర వివరాలకు https://ramagundamcorporation.telangana.gov.in/ సందర్శించగలరు లేదా 1800-425-7062 టోల్ ఫ్రీ నెంబరులో సంప్రదించగలరు.

కమిషనర్

రామగుండం నగరపాలక సంస్థ

15/02/2020

జతపర్చనైనది:

డివిజన్ వారీ ఎంపిక జరుగు స్థలాలు